భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం చేయాలి 7లో..

ఓటరు జాబితాలో తప్పొప్పులు సరి చూసుకోవాలి 7లో..

మండల సమస్యలపై కలెక్టర్‌కు వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు

కాసిపేట, సెప్టెంబరు 13: మండలంలోని కొండాపూర్ యాప వద్ద గుంతలమయమైన రోడ్డుకు మరమ్మతు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు శాశ్వత భవనం నిర్మించాలని శుక్రవారం కలెక్టర్ కుమార్ దీపక్‌కు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కొండాపూర్ యాప వద్ద ఉన్న రోడ్డు గుంతలమయంగా మారి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. కాసిపేట మండలానికి మంజూరైన సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల బెల్లంపల్లిలో కొనసాగుతుందని, కాసిపేటకు తరలించి శాశ్వత భవనం నిర్మించాలని కోరారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారన్నారు. మాజీ మండల ఉపాధ్యక్షుడు విక్రమ్ రావు, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సత్తయ్య, నర్సింగ్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు




వైద్య శిబిరం నిర్వహిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

బెల్లంపల్లి, సెప్టెంబరు 13: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధాకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం పలు వార్డుల్లో వైద్య శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నివారణకు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. 63 మందికి రక్త పరీక్షలు నిర్వహించారు. వైద్యులు సౌజన్య,శిరీష, ఆశా సిబ్బంది పాల్గొన్నారు.

దారుణ యాప్‌లు

- రుణం ఇస్తామంటూ సెల్‌ఫోన్‌లకు మెసేజ్‌లు
- ఆన్‌లైన్ యాప్‌ల ద్వారా రుణాలు తీసుకుంటున్న ప్రజలు
- మానసిక ఒత్తిడికి బెదిరింపులకు గురి చేస్తున్న వైనం
- వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యలు
- జిల్లాలో చోటు చేసుకుంటున్న వరుస ఘటనలు

బెల్లంపల్లి, సెప్టెంబరు 13: ఆన్‌లైన్‌లో రుణాలు ఇస్తామంటూ సెల్ ఫోన్‌లకు మెసేజ్‌లు పంపిస్తున్నారు. రుణం తీసుకుంటే వెంటనే మీ ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని పేర్కొంటున్నారు. సాధారణ, మధ్య తరగతి ప్రజల అవసరాల కోసం వీటి ఉచ్చులో పడుతున్నారు. వారం, పది రోజుల వ్యవధికే తీసుకున్న రుణానికి అధిక వడ్డీలు కట్టాలంటూ మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారు. అంత వడ్డీ చెల్లించక పోవడంతో వారి ఫోన్‌లో ఉన్న కాంటాక్టు నెంబర్లకు ఫోన్‌లు, మెసేజ్‌లు పంపిస్తూ భయపెడుతున్నారు. రుణాల వారు వేధిస్తుండడంతో మనసికంగా తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటనలు జిల్లాలో చోటు చేసుకుం టున్నాయి.



ఆన్‌లైన్ రుణాల పేరుతో ఉచ్చులోకి...

ఆన్‌లైన్ రుణాల పేరుతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారిని ఉచ్చులోకి దించుతున్నారు. వారి సెల్‌ఫోన్‌లకు మెసేజ్ లింకులను పంపిస్తూ క్లిక్ చేస్తే వెంటనే మీ ఖాతాల్లో డబ్బులు జమ వుతాయని తెలుపుతున్నారు. యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుంటే మీకు ఆన్‌లైన్ ద్వారా రుణాలు పొంద వచ్చని, క్షణాల్లో మీ ఖాతాల్లోకి డబ్బు వస్తుందని ఆశ పెడుతున్నారు. దీంతో ఆకర్షితులై కొందరు ఆన్‌లైన్ రుణాలను యాప్‌ల ద్వారా తీసుకుంటున్నా రు. యాప్‌ల ద్వారా రుణం తీసుకున్న వారికి వడ్డీ అడ్డూ అదుపు లేకుండా ఉంటుంది. రూ.7 వేలు రుణం తీసుకున్న వ్యక్తి కేవలం 15 రోజుల్లోనే రూ.10 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. రుణం తీసు కున్నది కొంతైతే కొంచం ఆలస్యమైనా వడ్డీకి వడ్డీ పేరుతో అసలు కంటే వడ్డీ రెండింతలయ్యేలా చేసి ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారు. ఆన్‌లైన్ రుణాల పేరుతో వందల యాప్‌లు పుట్టుకొచ్చాయి. ఈ యాప్‌ల ద్వారా ఎలాంటి డాక్యుమెంట్లు, ష్యూరిటీలు లేకుండా రుణాలు తీసుకునే నదుపాయం ఉండడంతో యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని రుణాలు తీసు కుంటున్నారు. రుణం తీసుకున్న వ్యక్తే యాప్ డౌన్ లోడ్ చేసుకున్న సమయంలో ఫోన్‌లోని ఫొటోలు, కాంటాక్టు లిస్టు వంటి వాటికి పర్మిషన్‌లు ఇవ్వడంతో డాటా ఆన్‌లైన్ రుణాలు ఇచ్చే వారికి చేరుతోంది.

మానసిక ఒత్తిడికి గురి చేస్తున్న వైనం

ఆన్‌లైన్ యాప్‌లో రుణాలు తీసుకుని కట్టలేని పరిస్థితి వస్తే అప్పటికే సదరు వ్యక్తి ఫోన్ కాంటాక్టు నెంబర్లు, ఫోన్‌లోని సమాచారం ఉంటుంది. దీంతో రుణం తీసుకున్న వ్యక్తి కాంటాక్టు లిస్టులోని ఫోన్ నెంబర్ల లోని బంధువులు, కుటుంబీకులకు ఫోన్ చేసి రుణం తీసుకోవడం లేదని ప్రచారం చేస్తూ ఇబ్బం దులకు గురి చేస్తున్నారు. అంతటితో ఆగకుండా ఇష్టానుసా రంగా కామెంట్లు చేస్తారు. చివరకు ఫొటో లు సైతం అశ్లీలంగా మార్ఫింగ్ చేస్తూ వారి కుటుం బీకులకు, బంధువులకు షేర్ చేస్తారు. ఫోన్ ము ట్టడానికే భయ పడే విధంగా రోజు వివిధ నెంబర్లతో ఫోన్ చేస్తూ చివరకు జీవితంపై విరక్తి వచ్చే విధంగా చేస్తారు. ఒత్తిడి, వేధింపులు భరించలేక చివరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

ఆత్మహత్యలు చేసుకుంటున్న జిల్లా వాసులు

- మంచిర్యాల పట్టణంలోని గోపాల్‌వాడకు చెందిన వివాహిత కళ్యాణి లోన్ యాప్ సంస్థ వేధింపులు భరించలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుం ది. అయినప్పటికీ రుణ యాప్ నిర్వాహకులు మృతదేహం ఫొటో పంపాలని కుటుంబీకులను ఒత్తిడికి గురి చేశారు.
- దండేపల్లి మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన రాజేంద్ర ప్రసాద్ ఆన్‌లైన్ యాప్ ద్వారా రూ.50 వేల రుణం తీసుకున్నాడు. వడ్డీ, చక్రవడ్డీ పేరుతో నిర్వాహకులు రూ.7 లక్షలు తిరిగి చెల్లించాలని వేధించాడు. అంతమొత్తం చెల్లించలేనని నిర్వాహకులకు చెప్పడంతో ఫొటోలు న్యూడ్‌గా మార్ఫింగ్ చేసి బంధువులు, స్నేహితులకు పంపిస్తామని బెదిరింపులకు గురి చేశారు. దీంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు.
- నస్పూర్‌కు చెందిన శ్రీకాంత్ లోన్ యాప్ ద్వారా రుణం తీసుకున్నాడు. రుణం తీసుకున్న డబ్బులను స్టాక్ మార్కెటింగ్ ట్రేడింగ్‌లో పెట్టాడు. ట్రేడింగ్‌లో నష్టాలు రావడంతో అప్పు చెల్లించలేదు. దీంతో అప్పులు చెల్లించాలని మానసిక ఒత్తిడికి గురి చేయడంతో శ్రీకాంత్ సెల్ఫీ వీడి యో తీసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.
- జిల్లా కేంద్రానికి చెందిన ఓ యువకుడు లోన్ యాప్ ద్వారా రూ.10 వేలు రుణం తీసుకున్నాడు. వడ్డీతో కలిసి రూ.30 వేలు చెల్లించాడు. ఇంకా డబ్బులు కట్టాలంటూ రోజుకు వివిధ నెంబర్ల నుంచి ఫోన్‌లు చేసి వేధింపులకు గురిచేశారు. దీంతో కుటుంబీకులు, బంధువులు, స్నేహితులకు తెలిస్తే పరువుపోతుందని ఆత్మహత్య చేసుకున్నాడు.
- జిల్లా కేంద్రంలోని రెడ్డి కాలనీకి చెందిన ఓ వ్యక్తి రుణయాప్‌ల ద్వారా లక్షల రూపాయల రుణం తీసుకున్నాడు. డబ్బులను ఆన్‌లైన్ బెట్టింగ్, స్టాక్ మార్కెట్‌లలో పెట్టి నష్టపోయాడు. దీంతో రుణయాప్‌ల వేధింపులు తట్టుకోలేక భార్య, ఇద్దరు పిల్లలను చంపి ఆత్మహత్య చేసుకున్నాడు.

యాప్‌లలో రుణాలు తీసుకోవద్దు

బన్సీలాల్, సీఐ, మంచిర్యాల

చిన్న చిన్న అవసరాలకు లోన్ యాప్‌లను ఆశ్రయిం చవద్దు. అడిగినంత డబ్బు ఇచ్చి సమస్యల్లో పడేయడమే రుణ యాప్ నిర్వాహకుల వ్యూహం. వారి వలలో పడి సమస్యల్లో చిక్కుకోవద్దు. రుణ యాప్‌లలో లోన్ తీసుకుంటే యాప్ నిర్వాహకుల ఫోన్‌లు, మెసెజ్‌ల ద్వారా కుటుంబీకులకు, స్నేహితులకు ఫోన్‌లు చేస్తూ వేధిస్తే భయపడవ ద్దు. అలాంటి ఫోన్‌లు వచ్చినప్పుడు పోలీసులకు సమాచారం అందించాలి. భయాందోళనలకు గురై క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకోవద్దు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

శ్రీరాంపూర్, సెప్టెంబరు 13 : మంచిర్యాల టౌన్-2 పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ వేణుగోపాల్, ఏఈ జాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏసీసీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు కారణంగా ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు కరెంట్ ఉండదని, మార్కెట్, జన్మభూమినగర్, జాఫర్ నగర్, ఇక్బాల్ అహ్మద్‌నగర్, ఇందిరానగర్, గౌతమి నగర్, ఇస్లాంపూర్, హైటెక్ సిటీ, సుభాష్‌రోడ్, ఎంసీసీ, అండాళమ్మ కాలనీ, గ్రీన్‌సిటీ, లక్ష్మీనగర్, వికాస్‌నగర్, మారుతినగర్, రాళ్లపేట ఏరియాలకు చెందిన వినియోగదారులు సహకరించాలని కోరారు.

నస్పూర్: నస్పూర్, ఆర్‌కే-6 విద్యుత్ సబ్‌స్టేషన్ల, 33 కెవి లైన్ మరమ్మతు కారణంగా శనివారం ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు గంటన్నరపాటు మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ రాంమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

ఉపాధిహామీ పథకం గ్రామాలకు వరం

జైపూర్, సెప్టెంబరు 13: ఉపాధిహామీ పథకం గ్రామాలకు వరం లాంటిదని డీఎల్‌పీవో ధర్మారాణి పేర్కొన్నారు. శుక్రవారం ఇందారం గ్రామ పంచాయతీలో ఉపాధిహామీ గ్రామసభ నిర్వహించారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తి వంద రోజులు పూర్తయ్యేలా పనులకు హాజరు కావాలని సూచించారు. మెటీరియల్ కాంపొండ్ కింద రోడ్లు, డ్రైనేజీలు నిర్మించుటకు అవకాశం కలుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని వినియోగించుకొని ఉపాధి పొందాలని సూచించారు. ఎంపీఓ, గ్రామ పంచాయతీ ప్రత్యేకాధి కారి శ్రీపతి బాపురావు, ఏపీవో వెంకటేశ్వర్లు, డీఆర్‌పీ రజిత, పంచాయతీ కార్యదర్శి సుమన్ పాల్గొన్నారు.

చికిత్స కోసం ఎల్‌వోసీ అందజేత



దండేపల్లి, సెప్టెంబరు 13: తాళ్ళపేట గ్రామానికి చెందిన బానయ్య వైద్య ఖర్చుల కోసం ఎల్‌వోసీని ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అందజేశారు. బానయ్య అనారోగ్యానికి గురై ఇటీవల హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం చేరాడు. వైద్య ఖర్చుల కోసం ఎల్‌వోసి కోసం నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్పందించి శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన నివాసంలో రూ.2.50 లక్షల ఎల్‌వోసి పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

రైల్వేస్టేషన్‌లో మోగిన ఎమర్జెన్సీ అలారాం

ఉలిక్కిపడిన ప్రజలు, ప్రయాణికులు

బెల్లంపల్లి, సెప్టెంబరు 13: బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌లో శుక్రవారం రాత్రి 7 గంటల సమయంలో ఎమర్జెన్సీ అలారం ఉపయోగించడంతో స్థానిక ప్రజలు, రైల్వే ప్రయాణికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అధిక శబ్దంతో అలారం మోగడంతో సమీప ప్రజలు, ప్రయాణికులు రైల్వే స్టేషన్‌లో ఏ జరిగిందోనని కంగారు పడ్డారు. స్టేషన్ పరిసర ప్రాంత ప్రజలు ఏకంగా రైల్వే స్టేషన్‌కు వెళ్లి సిబ్బందిని ఏం జరిగిందని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లో ఉపయోగించే ఎమర్జెన్సీ అలారం ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు ఉపయోగిస్తారు. ఈ విషయంపై స్టేషన్ సిబ్బందిని అడగగా ఎమర్జెన్సీ అలారం పరీక్షించడానికి ఉపయోగిస్తున్నామని, ఇది దాదాపు 3 నుంచి 4 కిలోమీటర్ల వరకు శబ్దం వినిపిస్తుందని తెలిపారు.

పురుగుల అన్నం.. నీళ్ల పప్పు...

- ఆదర్శ మోడల్ కళాశాల భోజన తీరుపై న్యాయాధికారి ఆగ్రహం



కేజీబీవీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న జడ్జి



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి ముఖేష్

కాసిపేట, సెప్టెంబరు 13: విద్యార్థులకు పురుగుల అన్నం.. నీళ్ల పప్పు వడ్డించడంపై బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి ముఖేష్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలతోపాటు ఆదర్శ మోడల్ కళాశాల హాస్టల్‌ను పరిశీలించారు. మోడల్ కళాశాలలో పురుగుల అన్నంతోపాటు నీళ్ల పప్పు వడ్డించడాన్ని చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారా అని ప్రశ్నించారు. కొంత కాలంగా పురుగుల అన్నం వడ్డిస్తున్నారని విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. బెడ్ షీట్లు లేవని, పెరుగు వడ్డించడం లేదని, పల్లి పట్టీని చిన్న ముక్కలుగా చేసి ఇస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం వడ్డించకపోతే శాఖపరమైన చర్యలు ఉంటాయన్నారు. విద్యార్థుల సామర్థ్యం పరీక్షించి అసహనం వ్యక్తం చేశారు. నివేదిక రూపొందించి ఉన్నతాధికారులకు అందజేస్తామని పేర్కొన్నారు. వారం రోజుల్లోగా మళ్లీ వస్తానని, మెనూ, చదువులో మార్పు రాకపోతే చర్యలు ఉంటాయన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మనోహర్, సీనియర్ న్యాయవాదులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

బెల్లంపల్లి: చట్టాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి ముఖేష్ అన్నారు. శుక్రవారం ఆటో డ్రైవర్లకు న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. జడ్జి దృష్టికి ఆటో యూనియన్ నాయకులు పలు సమస్యలను తీసుకెళ్లారు. పట్టణంలో రోడ్డుకు ఇరువైపులా వీధి వ్యాపారులు వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని పేర్కొన్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారులు ఆటోలకు ఫైనాన్స్ ఇచ్చి అధిక వడ్డీ వసూలు చేస్తున్నారన్నారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చిప్ప మనోహర్‌తో పాటు న్యాయ వాదులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

బఫర్ జోన్లలో నిర్మాణాలు చేపట్టవద్దు



బొట్లకుంట చెరువును పరిశీలిస్తున్నకలెక్టర్, మంచిర్యాలలో నిర్మాణం పనులు పరిశీలిస్తున్న కలెక్టర్

లక్షెట్టిపేట రూరల్, సెప్టెంబరు 13: లక్షెట్టిపేట మున్సిపాలిటీ, మండల పరిధిలోని ఎల్‌ఎఫ్‌టీ, బఫర్ జోన్లలో ఉన్న భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ బొట్లకుంట, ఇటిక్యాల చెరువులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎల్‌ఎఫ్‌టీ, బఫర్ జోన్లలో చేపట్టిన అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. నిబంధనలు బేఖాతరు చేస్తూ అక్రమ నిర్మాణాలకు పూనుకుంటే వెంటనే తొలగిస్తామని హెచ్చరించారు. ఎల్‌ఎఫ్‌టీ, బఫర్ జోన్ల పరిధిలోని భూములను గుర్తించి, వాటిలో నిర్మాణాలు ఉన్నట్లయితే తొలగించాలని అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ దిలీప్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సెంట్రల్ డ్రగ్ స్టోర్ నిర్మాణ పనుల పరిశీలన

మంచిర్యాల కలెక్టరేట్: ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలో సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐటీఐ కళాశాల సమీపంలో డ్రగ్ స్టోర్ భవన నిర్మాణ పనులను ఆర్ఎంవో శ్రీధర్, ప్రిన్సిపాల్ రమేష్‌లతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి తీసుకువచ్చిన మందులను స్థానిక స్టోర్‌లో నిల్వ చేస్తామన్నారు. ఇక్కడి నుంచి మంచిర్యాల, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, చెన్నూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేస్తామన్నారు. గతంలో ఆదిలాబాద్ నుంచి మందుల సరఫరా జరిగేదన్నారు. నిర్మాణ పనులను సత్వరం పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న నిర్వాహకులు

లక్షెట్టిపేట రూరల్, సెప్టెంబరు 13: లక్షెట్టిపేటలోని బాలుర కళాశాల మైదానంలో శుక్రవారం అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు నిర్వహించారు. సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ అండర్-14, 16, 19, 20 ఏళ్ల బాలబాలికలకు ఎంపిక పోటీలు జరిగాయి. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 19, 20వ తేదీల్లో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్శిటీలో నిర్వహించే రాష్ట్ర స్థాయి చాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటారని డీసీఓ శ్రీధర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించి, ఒలింపిక్స్ వరకు తీసుకెళ్లడానికి కృషి చేయాలని అన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సాంబమూర్తి, కార్యదర్శి మారయ్య, ఎస్‌టీఎఫ్ కార్యదర్శి బాబురావు, ఎంజేపీ ప్రిన్సిపాల్ రోనాల్డ్ కిరణ్ పాల్గొన్నారు.

అద్దె దుకాణాల కేటాయింపునకు దరఖాస్తుల ఆహ్వానం

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 13: కోటపల్లి మండల కేంద్రంలోని షెడ్యూల్ కులాల కార్పొరేషన్‌కు చెందిన 5 దుకాణాలను అద్దె ప్రాతిపదికన కేటాయిం చేందుకు షెడ్యూల్ కులాల వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహ కార అభివృద్ధి సంఘం కార్యనిర్వాహక సంచాలకులు సీహెచ్ దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. సంవత్సర ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండి 21 నుంచి 50 సంవత్సరాల లోపువారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కనీస విద్యార్హత 5వ తరగతి చదివి ఉం డాలన్నారు. ఈ నెల 25వ తేదీలోగా జిల్లా కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

సీతారాం ఏచూరికి నివాళి



బెల్లంపల్లిలో నివాళులర్పిస్తున్న ఎంసీపీఐ నాయకులు

బెల్లంపల్లి, సెప్టెంబరు 13: పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి ఎంసీపీఐ (యు)పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్ర ప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి విద్యార్థి దశ నుంచే వామపక్ష ఉద్యమాల వైపు ఆకర్షితులయ్యారన్నారు. ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేశారన్నారు. సోషలిజం, కమ్యూనిజం రావాలని, నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస వరకు ప్రజలకే తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. పట్టణ కార్యదర్శి రమేష్, సతీష్, ఆకాష్, వేణు, సురేష్ పాల్గొన్నారు.

లక్షెట్టిపేట రూరల్: సీతారాం ఏచూరి ఆదర్శణీయుడని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ ఉపాధ్య క్షుడు కల్లెపల్లి విక్రమ్ అన్నారు. పట్టణంలోని అంబేద్క ర్ చౌరస్తాలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూమి, భుక్తి, పీడిత జన విముక్తి కోసం పోరాడిన మహనీయుడన్నారు. పేదల పక్షాన నిరంతరం పోరాడిన ఆయన మరణం తీరని లోటన్నారు. దుంపల రంజిత్‌కుమార్, దర్శనాల నవీన్ కుమార్, దర్శనాల రమేష్, రాజ్‌కుమార్, చంద్రయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని నిరసన



ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

భీమారం, సెప్టెంబరు 13: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని అధికారులు, నాయకులకు చెప్పినా తమ పరిష్కరించడం లేదని కాలనీవాసులు శుక్రవారం నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కొన్నేళ్ళ క్రితం బోరు మోటార్ స్టార్టర్ పాడైపోగా, బోరు బావి శిథిలావస్థకు చేరిందని, అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. వర్షాకాలం అయినప్పటికీ సుదూర ప్రాంతం నుంచి తాగు, ఇతర అవసరాల కోసం బిందెలతో నీరు తెచ్చుకొంటున్నామని తెలిపారు. అధికారులు స్పందించి మోటార్ స్టార్టర్ ఏర్పాటు చేయాలని వారు కోరారు కాలనీవాసులు మల్లయ్య, రమేష్, దేవక్క, సరోజన, బాలమ్మ పాల్గొన్నారు.

స్థలం ఆక్రమణలకు గురి కాకుండా చూడాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

చెన్నూరు, సెప్టెంబరు 13: చెన్నూరు పట్టణ శివారులో జర్నలిస్టులకు ప్రతిపాదించిన ఇళ్ల స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని శుక్రవారం ప్రెస్ క్లబ్ సభ్యులు, పాత్రికేయులు తహసీల్దార్ మల్లికార్జున్‌కు వినతి పత్రం అందజేశారు. పట్టణ శివారులో సర్వేనెంబరు 863లో 8.05 ఎకరాల భూమి ఉండగా, అందులో 2.20 ఎకరాల భూమి జర్నలిస్టులకు గతంలో అధికారులు కేటాయించేందుకు ప్రతిపాదనలు పంపించినట్టు తెలిపారు. స్థానికంగా కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిపారు. అక్రమార్కుల చేతిలోకి పోకుండా చూడాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో ప్రెస్‌క్లబ్ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

చెన్నూరు, సెప్టెంబరు 13: జైనూరు మండలం దేవగూడ గ్రామానికి చెందిన ఆదివాసి మహిళపై అత్యాచారయత్నం, దాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని నియోజకవర్గానికి చెందిన ఆదివాసి సంఘం నాయకులు శుక్రవారం సీఐ రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. నిందితుడికి ఉరి శిక్ష వేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సంఘ నాయకులు శేఖర్, జైలు, మాంతయ్య రమేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు, పెట్రోలియం ఉత్పత్తులతో పర్యావరణంపై తీవ్ర ప్రభావం

పర్యావరణ పరిరక్షణ సంస్థ

కోల్‌సిటీటౌన్, సెప్టెంబర్ 13: శిలాజ ఇంధనాలు, బొగ్గు, పెట్రోలియం ఉత్పత్తుల వినియోగంతో పర్యావరణం, మానవ సమాజంపై తీవ్రప్రభావం చూపుతుందని పర్యావరణ పరిరక్షణ సంస్థ వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం గోదావరిఖని స్నేహసాహితీ గ్రంథాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పర్యావరణ పరిరక్షణసంస్థ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉమామహేశ్వర రావు, కేవీ ప్రతాప్ మాట్లాడారు. నేడు ప్రపంచంలో శిలాజ ఇంధనాలైన బొగ్గు, పెట్రోలియం తదితర ఉత్పత్తులు మానవ మనుగడకు ప్రమాదంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే భూమి నివాసయోగ్యం కానీ స్థితికి చేరిందని, 2050నాటికి భూమి మీద తేనెటీగలు లేని స్థితి ఏర్పడనున్నదని, ఇంకా మనుషులు జీవించడం చాలా కష్టంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నామన్న కారణాన్ని చూపిస్తూ కోట్ల సంవత్సరాలుగా తయారు అయిన భూమిలో ఉన్న బొగ్గు పెట్రోలియం తదితర సంపదను విచ్చలవిడిగా తవ్వుతూ భూ వాతావరణాన్ని సర్వనాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యంత్రాల సహాయంతో తీసున్న ఓపెన్‌కాస్టుల వల్ల ఉద్యోగాలు ఇస్తున్నామన్న వాదన ఒక బూటకమైందని దీనివల్ల కార్పొరేట్ సంపన్నులు మరింత సంపన్నులు కావడం తప్పితే సమాజానికి జరిగే మేలు ఏమీ లేదన్నారు. పర్యావరణ విధ్వంసం వల్ల నష్టపోయేది సామాన్య మధ్యతరగతి ప్రజలేనని తెలిపారు. బొగ్గు పెట్రోలియం ఉత్పత్తులు వాడకం పూర్తిగా తగ్గించి పునరుత్పాదక ఇంధనాలైన సోలార్, హైడ్రోజన్ లాంటి విద్యుత్ శక్తి వాడకం కోసం ప్రభుత్వాలు ప్రణాళికలు వేయాలని సూచించారు. ప్రజలు కూడా ఏ వస్తువులను కూడా విచ్చలవిడిగా వాడవద్దన్నారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. స్నేహసాహితీ గ్రంథాలయం అధ్యక్షులు, కవి ఏలేశ్వరం వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సత్యనారాయణ, రవి, వేముల అశోక్, జేవి రాజు పాల్గొన్నారు.

శ్రీపాద ఎల్లంపల్లికి కొనసాగుతున్న వరద

పెద్దపల్లి, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టులోకి శుక్రవారం సాయంత్రం వరకు 33,508 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నది. దీంతో వరద నీటిని అంచనా వేస్తూ 6 గేట్ల ద్వారా 33,078 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదిలి పెడుతున్నారు. 430 క్యూసెక్కుల నీటిని ఎన్టీపీసీకి, హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 20.175 టీఎంసీల నీళ్లు వస్తున్నాయి.

ఏజన్సీకి కొండగట్టు మాస్టర్‌ప్లాన్ తయారీ

● తీర్మానం చేసిన కమిటీ

● హైదరాబాద్‌లో సభ్యుల సమావేశం

మల్యాల, సెప్టెంబరు 13: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం మాస్టర్‌ప్లాన్ ఏజన్సీ ద్వారా రుపొందించడానికి నిర్ణయించారు. ఇందుకు గాను అవసరమైన ఏజన్సీ నియామకానికి మాస్టర్‌ప్లాన్ కమిటీ సభ్యులు తీర్మానం చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో కమిటీ సభ్యులు దేవాదాయ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం అయ్యారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో మాస్టర్‌ప్లాన్ తయారీని ఏజన్సీకి అప్పగించాలని నిర్ణయించగా అందుకు గాను ఈ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా చర్యలు తీసుకుంటామని ఈవో రామకృష్ణరావు తెలిపారు. ఏజన్సీలు రుపొందించిన మాస్టర్‌ప్లాన్ పరిశీలించి అందుకు తగిన చర్యలు చేపట్టడానికి ఏకగ్రీవంగా తీర్మానం చేశామన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఎండోమెంట్ సీఈ, అడిషనల్ కమిషనర్, ఎస్ఈ, స్తపతి, ఈఈ, వేములవాడ దేవస్థానం ఈఈ, కొండగట్టు ఈవో రామకృష్ణరావు, ప్రధానర్చకులు జితేంద్రప్రసాద్‌లతో పాటు ఆలయ అధికారులు అంజయ్య చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మంత్రుల కమిటీని ఉపసంహరించుకోవాలి

సుభాష్‌నగర్, సెప్టెంబరు 13: ఎస్సీ వర్గీకరణ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఉత్తమ్ మంత్రులకమిటీని ఉపసంహరించుకోవాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాటసమితి రాష్ట్ర కోకన్వీనర్ నల్లల కనకరాజు డిమాండ్‌చేశారు. శుక్రవారంసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీల అభిప్రాయాన్ని సేకరించకుండా వర్గీకరణ అమలుపేరుతో కమిటీ వేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని భావిస్తున్నామన్నారు. ఈమంత్రుల కమిటీవల్ల మాల, ఉపకులాలకు ఏమాత్రం న్యాయం జరగదన్నారు. ఒక్క మాల మంత్రి లేకుండా కమిటీని ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం నియమించిన కమిటీలో రెడ్డి,మాదిగ,ఎస్టీ,బీసీ,బ్రాహ్మణ సామాజిక వర్గాలకు చెందిన వారు ఉన్నారని, మంత్రుల కమిటీలోనే మాలలకు అన్యాయం జరిగిందన్నారు. ఈ కమిటీని స్వాగతించడం లేదన్నారు. మాల, మాలఉపకులాలను మోసం చేయడానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కంకణం కట్టుందన్నారు. మంత్రుల కమిటీని రద్దుచేసి సిట్టింగ్ న్యాయ మూర్తితో కమిషన్ వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎస్సీల జనాభా లెక్కలు సేకరించాలన్నారు.

బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

బెల్లంపల్లి, సెప్టెంబరు 13: ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై జరిగిన దాడికి నిరసనగా బీఆర్ఎస్ నాయకులు తరలిరావాలని ఎమ్మెల్యే హరీ‌ష్‌రావు పిలుపు మేరకు శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ నాయకులను హైద్రాబాద్‌కు వెళ్లకుండా ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నాయకులు సబ్బని అరుణ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

భీమారం: బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్, సీనియర్ నాయకులు దాసరి మధునయ్య, రాము, రాజ్‌కుమార్ నాయక్‌లు హైదరాబాద్ వెళ్ళకుండ ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ పాలనలో అక్రమ అరెస్టులు కొనసాగుతున్నాయని, రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు హైదరాబాదకు బయలుదేరితే ఇలా అరెస్టు చేయడం భావ్యం కాదన్నారు. పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి హేయమైన చర్య

జన్నారం, సెప్టెంబరు 13: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ అనుచరులు దాడి చేయడం హేయమైన చర్య అని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు బాలసాని శ్రీనివాస్‌గౌడ్, మండల ప్రధానకార్యదర్శి జనార్దన్‌లు అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కక్షకట్టి దాడి చేయడం సరికాదన్నారు. కోఆప్షన్ సభ్యులు మునవర్‌అలీ ఖాన్, నాయకులు కమ్మల విజయ్‌ధర్మ, ఫజల్‌ఖాన్, శ్రీధర్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

గట్రావుపల్లిలో వైద్య శిబిరం

కాసిపేట, సెప్టెంబరు 13: దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం గట్రావుపల్లిలో నిర్వహించిన వైద్య శిబిరం నిర్వహించారు. వర్షాకాలంలో గిరిజనులు వ్యాధుల బారిన పడి ఇబ్బందులు పడుతున్నారు. గుర్తించిన కంపెనీ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసింది. వంద మందికి పైగా రోగులను పరీక్షించారు. 25 మంది జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించామని డాక్టర్ నవీన్ పేర్కొన్నారు. వీరికి మెరుగైన వైద్యం కోసం కంపెనీ డిస్పెన్సరీకి తరలిస్తున్నామన్నారు. కంపెనీ ప్రెసిడెంట్ సత్యబ్రత్ శర్మ మాట్లాడుతూ ఓరియంట్ కంపెనీ పరిసర ప్రాంతాలను గిరిజన గూడాలను దత్తత తీసుకొని మెరుగైన వైద్య సేవలతోపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. యూనిట్ హెడ్ బాలగిరిధర్, డాక్టర్ ఝాన్సీ, సీనియర్ జనరల్ మేనేజర్ అనంద్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

కాసిపేట, సెప్టెంబరు 13: రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా అభయహస్తం రూ.500లకే గ్యాస్ సిలిండర్ కార్డులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ అందజేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా సిలిండర్ అందజేస్తున్నామన్నారు. లబ్ధిదారులు రేషన్ డీలర్ల వద్ద నుంచి అభయహస్తం కార్డులను తీసుకోవాలని సూచించారు. ముత్యంపల్లి, చిన్నధర్మరం, కాసిపేట, ధర్మరావుపేట, తాటిగూడం, సోమగూడం-కె గ్రామ పంచాయతీలకు చెందిన మాజీ సర్పంచులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

వినాయక మండపాల్లో మాజీ ఎమ్మెల్యే పూజలు



మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 13: పాత మంచిర్యాల పరిధిలోని 8వ వార్డులో పలు వినాయక మండపాల వద్ద మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని దర్శించుకొని నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్టు ఆయన పేర్కొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

నస్పూర్: స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని లక్ష్మిగణపతి దేవాలయంలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ సంజీవ్‌రెడ్డి దంపతులు శుక్రవారం రాత్రి మొక్కులు చెల్లించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రఘుపతి రావు నిర్వహిస్తున్న పూజ కార్యక్రమాలను వెల్లడించారు. గణపతి నవరాత్రుల సందర్భంగా నిర్వహించే అన్నదాన ప్రసాద వితరణ చేస్తున్నామన్నారు.

భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం చేయాలి

భీమిని, సెప్టెంబరు 13: శాంతియుత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జనం చేసుకోవాలని తాండూర్ సీఐ కుమారస్వామి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో మండపాల నిర్వాహకులతో మాట్లాడారు. పోలీస్ అధికారుల సూచనల మేరకు నిర్వాహకులు నియమాలను పాటిస్తూ సహకరించాలన్నారు. అనంతరం రాంపూర్, భీమిని చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఎస్సై విజయ్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాదం లక్ష్మీనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ గడ్డం మహేశ్వర్ గౌడ్, ఎల్లాగౌడ్, ఓంప్రకాష్ గుప్తా పాల్గొన్నారు.

తాండూర్: ఈ నెల 15,16 తేదీల్లో వినాయక నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సీఐ కుమారస్వామి అన్నారు. తాండూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ విద్యుత్ వైర్లను చూసుకుంటూ శోభాయాత్ర సాగాలన్నారు. ఎంపీడీఓ శ్రీనివాస్, ఆర్ఐ అంజన్ కుమార్, విద్యుత్ ఏఈ ప్రభాకర్, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.



రాంపూర్ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఐ

మందమర్రి టౌన్: వినాయక నిమజ్జన శోభాయాత్ర శాంతియుతంగా నిర్వహించాలని సీఐ శశిధర్‌రెడ్డి తెలిపారు. హిందూ ఉత్సవ కమిటీ నాయకులతో సమావేశమయ్యారు. సర్కిల్ పరిధిలోని మందమర్రి, కాసిపేట, రామకృష్ణాపూర్‌లో 300లకు పైగా విగ్రహాలు ప్రతిష్టించారని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా వ్యవహరించాలన్నారు. డీజేలను వాడవద్దని, కోలాటాలు, భజన గీతాలు ఆలపిస్తేనే బాగుంటుందని తెలిపారు. పట్టణంలోని అక్షర యూత్ వారు ప్రతిష్ఠించిన మట్టి వినాయ కుడి వద్ద సీఐ, ఎస్సైలు ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు అనంతచార్యులు పూజలు నిర్వ హించారు. కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ పాల్గొన్నారు. అధికారులను సన్మానించారు.

వినాయక విగ్రహాల మండప నిర్వాహకులకు శనివారం మార్కెట్ సెంటర్లో బహుమతుల ప్రదానం చేస్తామని మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు తెలిపారు. 8 సంవత్సరాలుగా నిర్వాహకులను సన్మానించి బహుమతులు అందజేస్తున్నామని తెలిపారు. మందమర్రి, రామకృష్ణాపూర్‌తో పాటు మండల వ్యాప్తంగా కూడా నెలకొల్పిన వారు మార్కెట్‌కు తరలిరావాలని తెలిపారు. మట్టి విగ్రహాలను ప్రతిష్టించిన వారికి ప్రత్యేక బహుమతులను అందజేస్తామని పేర్కొన్నారు. ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్ హాజరవుతారని తెలిపారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం చేస్తున్న రజక సంఘం నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 13: రజక సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. హైదరాబాద్ కోఠిలోని మహిళా కళాశాలకు చాకలి ఐలమ్మ పేరు పెట్టడం అభినందనీయమని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కటుకూరి రాజన్న, పట్టణ అధ్యక్షుడు పారిపెల్లి శ్రీనివాస్ అన్నారు. ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో వీరోచిత పోరాటం చేసిందన్నారు. వీరనారిని గత ప్రభుత్వం విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గుర్తింపు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఐలమ్మ మనుమరాలికి రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించడం రజకులకు గర్వకారణమన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి కొత్తకొండ పోశం, సలహాదారు రమేష్, ఉపాధ్యక్షుడు ధర్మయ్య, వార్డు సభ్యులు కండె కృష్ణ, సమ్మయ్య, శేఖర్ పాల్గొన్నారు.

కుంకుమార్చన, అన్నదానాలు



మ్యాదరిపేటలో కుంకుమార్చన పూజలో మహిళలు

దండేపల్లి, సెప్టెంబరు 13: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పలు గ్రామాల్లోని వినాయక మండపాల వద్ద శుక్రవారం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. పలు వినాయక మండల వద్ద అన్నదానాలు ఏర్పాటు చేశారు. మండలంలోని పలు మండపాల వద్ద భక్తులు ఉదయం, రాత్రి వేళలో భజన, సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు.

ఓటరు జాబితాలో తప్పొప్పులు సరిచూసుకోవాలి

జైపూర్, సెప్టెంబరు 13 : ప్రజలు ఓటరు జాబితాలో ఉన్న తప్పొప్పులను సరి చూసుకోవాలని డీఎల్‌పీవో ధర్మారాణి పేర్కొన్నారు. శుక్రవారం ఇందారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీఓ శ్రీపతి బాపురావుతో కలిసి రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల ఓటరు జాబితాను ప్రదర్శించారు. ఆమె మాట్లాడుతూ ప్రజలు ఓటరు జాబితాలో తమ పేర్లు చూసుకొని తప్పులు ఉంటే సరి చేసుకోవాలని సూచించారు. కార్యదర్శి సుమన్ పాల్గొన్నారు.

తాండూర్: ఓటరు జాబితాపై ఏమైనా అభ్యంతరాలు, సలహాలు ఉంటే ఈ నెల 21 లోపు తెలియజేయాలని ఎంపీడీవో శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. శుక్రవారం అన్ని గ్రామ పంచాయతీ, ఎంపీడీఓ కార్యాలయంలో డ్రాఫ్ట్ ఓటరు లిస్టు ప్రచురించామన్నారు. ఈ నెల 28న ఫైనల్ ఓటరు జాబితా ప్రదర్శిస్తామన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే కార్యదర్శుల దృష్టికి తీసుకొని రావాలని సూచించారు.



ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న అధికారులు

కాసిపేట: గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల జాబితాను సత్యనారాయణ సింగ్ విడుదల చేశారు. సాధారణ ఎన్నికల్లో భాగంగా 2024లో ఓటర్లను మెర్జ్ చేసిన అనంతరం జాబితాను విడుదల చేశామన్నారు. పంచాయతీల్లో జాబితాలు ప్రదర్శనకు ప్రదర్శిస్తున్నామని ఎంపీడీవో పేర్కొన్నారు. ఎంపీవో శేఖ్ సఫ్దర్‌అలీ, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

పూర్తయిన ఊర చెరువు సర్వే



మ్యాపును పరిశీలిస్తున్న ఇరిగేషన్ డీఈ

భీమారం, సెప్టెంబరు 13: మండల కేంద్రంలోని ఊర చెరువు సర్వే శుక్రవారంతో పూర్తయ్యింది. కొంత కాలంగా సర్వే చేసినప్పటికీ హద్దులకు నోచుకోకుండా పోయింది. భీమారం గ్రామానికి చెందిన యువకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు వారం రోజులనుంచి సర్వేపనులుచేసి శుక్రవారం చెరువు హద్దులను ఏర్పాటుచేసి మార్కింగ్ పూర్తిచేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సదానందం మాట్లాడుతూ, గ్రామస్థుల సమక్షంలో ఊరచెరువు సర్వే నెంబర్ 570లో 14 ఎకరాల 39గుంటల భూమికి హద్దులు ఏర్పాటు చేశామని, సర్వే రిపోర్టును ఇరిగేషన్ అధికారులు మార్కింగ్ చేసిన చోట ఫిక్స్‌డ్ హద్దురాళ్లను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. సర్వే పూర్తిస్థాయి నివేదికను కలెక్టర్‌కు అందిస్తామన్నారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారిపై ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇరిగేషన్ డీఈ శారద, ఏడీఈ సర్వేయర్ శ్రావణ్‌కుమార్, ఇరిగేషన్ ఈఈ విష్ణువర్ధన్, ఆర్ఐ స్రవంతి, ఇరిగేషన్ ఏఈ అఖిల్ ఉన్నారు. ఎస్ఐ రాములు ఆధ్వర్యంలో పోలీసు బలగాలతో పటిష్ట బందోబస్తును నిర్వహించారు.

అదనపు సీఎంవోకు సన్మానం

శ్రీరాంపూర్, సెప్టెంబరు 13: గోదావరిఖని ఏరియా ఆస్పత్రిలో డిప్యూటీ సీఎంఓగా పనిచేస్తూ అదనపు సీఎంఓగా పదోన్నతి పొందిన డాక్టర్ కిరణ్ రాజ్‌ను శ్రీరాంపూర్ ఏరియా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియాఎస్సీ లైజన్‌అధికారి కెకిరణ్ కుమార్, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దేగలప్రవీణ్‌కుమార్, కార్యదర్శినక్కసుమన్,దరిపల్లిశ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ హాస్పిటల్ ఓపీ సేవలు నిలిపివేత

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 13: పెద్దపల్లిలో చిల్డ్రన్ స్పెషలిస్ట్‌పై దాడికి నిరసనగా శుక్రవారం మంచిర్యాల పట్టణంలోని పిల్లల దవాఖానాలు మూసివేశారు. డాక్టర్లపైదాడులు అధికమవుతున్నాయని, ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టాలని వైద్యులు డిమాండ్ చేశారు. ప్రత్యేక చట్టాలు తేవాలన్నారు. పిల్లల దవాఖానాలు తెరు చుకోకపోవడంతో వైద్యంకోసం వచ్చినవారు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

దొంగ అరెస్టు

జన్నారం, సెప్టెంబరు 13: మండల కేంద్రంలో గత నెల 8న ఎలక్ట్రికల్, హార్డ్‌వేర్ షాపు యజమాని రామ్‌సింగ్ కుటుంబం తాళం వేసిన ఇంట్లో చొరబడి దొంగతనం చేసిన నిర్మల్‌కు చెందిన శంకర్‌రామ్ దేవసీని అరెస్టు చేసి రిమాండుకు పంపినట్టు సీఐ అల్లం నరేందర్ తెలిపారు. యజమాని ఇంట్లో నుంచి దొంగలించిన మూడు తులాల మంగళసూత్రం, బంగారు చైను, వెండి ఆభరణాలు, గతంలో తిమ్మాపూర్‌లో చోరీ చేసిన మూడు తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు గతంలో బజార్‌హత్నూర్, ఇచ్చోడ పలు ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడ్డాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై రాజవర్ధన్‌తో పాటు సిబ్బంది ఉన్నారు.

కలెక్టరేట్ ఎదుట మున్సిపాలిటీ కార్మికుల ధర్నా

ఆసిఫాబాద్, సెప్టెంబరు 13: పెండింగ్‌లోఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్‌చేస్తూ శుక్రవారం ఆసిఫాబాద్ మున్సిపాలిటీ కార్మికులు ధర్నాచేశారు. ఈసందర్భంగా ఆసంఘం నాయకులు శ్రీకాంత్, రాజయ్య మాట్లాడుతూ ఫిబ్రవరి నుంచి పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లిచాలని కోరారు. 15రోజుల్లో తమ సమస్యను పరిష్కరించకుంటే ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్మికులు సమ్మయ్య, పద్మ, మోతీరాం, ఇస్తారి, సాగర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

కోమటిగూడ, దుబ్బగూడ గ్రామాల్లో వైద్యశిబిరాలు

వాంకిడి, సెప్టెంబరు 13: మండలంలోని కోమటిగూడ, దుబ్బగూడ గ్రామాల్లో శుక్రవారం వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 109 మందికి పరీక్షలు నిర్వహించి జ్వరాలతో బాధపడుతున్న 11 మంది నుంచి రక్తనమునాలు సేకరించారు. కార్యక్రమంలో సిబ్బంది రేణు, సునీత, భగవన్ దాస్, తదితరులు పాల్గొన్నారు.



కోమటిగూడలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

మోకాళ్లపై నిల్చుని కార్మికుల నిరసన

ఆసిఫాబాద్, సెప్టెంబరు 13: ఆసిఫాబాద్ సీహెచ్‌సీ ఆసుపత్రిలో పని చేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పేషంట్‌కేర్ కార్మికులు తమ పెండింగ్ వేతనాలు ఇవ్వాలని శుక్రవారం ఆసుపత్రి ఆవరణలో మోకాళ్లపై నిల్చుని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిబ్బంది మురళీ, హరీష్, మమత, నీల, గుణవంతరావు తదితరులు పాల్గొన్నారు.



మోకాళ్లపై నిల్చుని నిరసన తెలుపుతున్న కార్మికులు

'మహాలక్ష్మి' పత్రాల పంపిణీ

బెజ్జూరు, సెప్టెంబరు 13: మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వం చేపట్టిన ఆరుగ్యారెంటీలలో ఒక్కటైన మహాలక్ష్మి పథకం ధ్రువపత్రాలను కాంగ్రెస్‌నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీవర్ధన్,తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ ఉపసర్పంచ్ మృతి

దహెగాం, సెప్టెంబరు 13: మండలకేంద్రానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ పుప్పాల రాజయ్య(75) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతిచెందాడు. ఆయన కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. శుక్రవారం ఆస్పత్రిలో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఇసుక లారీ పట్టివేత

వాంకిడి, సెప్టెంబరు 13: మండలంలోని కనర్‌గాం నుంచి మహారాష్ట్రకు ఇసుకలోడ్‌తో వెళ్తున్న లారీ(ఎంహెచ్34 బిజడ్ 0221)ని పట్టుకున్నట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు. కనర్‌గాం వాగునుంచి మహారాష్ట్రకు అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు వాంకిడి టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా లారీని పట్టుకున్నట్లు తెలి పారు. లారీ డ్రైవర్ కోట్నాక జగత్‌రావును అదుపులోకి తీసుకుని లారీని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కౌటాల, సెప్టెంబరు 13: సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా కౌటాల మండలంలో నేడుఉదయం 10నుంచి 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్‌శాఖాధికారులు తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించగలరని కోరారు.

కెరమెరి: మండల కేంద్రంతోపాటు అన్నిగ్రామాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ రమేష్ తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న స్తంభాలు, లైన్‌మరమ్మతులు చేపడుతున్నామని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

నియర్ బై క్రీడాపోటీలు

రెబ్బెన, సెప్టెంబరు 13: గోలేటిలోని సీఈఆర్ క్లబ్‌లో నియర్ బై టేబుల్‌టెన్నిస్, షటిల్ బ్యాడ్మింటన్‌పోటీలను శుక్రవారం ఏరియా ఇంజనీర్ భీంరావు జాడే ప్రారంభించారు. ఈ పోటీల్లో మందమర్రి, బెల్లంపల్లి ఏరియాలోని ఉద్యోగక్రీడాకారులు పాల్గొన్నారు. పోటీల్లో ప్రథమస్థానాల్లో నిలిచిన ఉద్యోగ క్రీడాకారులు కంపెనీస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు బయ్యమొగిలి, సీనియర్ పీవో ప్రశాంత్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ అశోక్, బెల్లంపల్లి ఏరియా స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కిరణ్, జనరల్‌కెప్టెన్ చంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపాల్లో కుంకుమ పూజలు

రెబ్బెన/సిర్పూర్(టి)/కౌటాల, సెప్టెంబరు 13: మండలకేంద్రాల్లోని గణేష్ మండపాల వద్ద శుక్రవారం మహిళలు కుంకుమపూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.





రెబ్బెన, కౌటాలలో కుంకుమ పూజల్లో పాల్గొన్న మహిళలు

గ్రామ పంచాయతీల్లో ఓటరు జాబితా ప్రదర్శన



సిర్పూర్(టి)లో ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న ఎంపీడీవో

బెజ్జూరు/సిర్పూర్(టి)/చింతలమానేపల్లి/పెంచికలపేట/దహెగాం/కెరమెరి, సెప్టెంబరు 13: మండలాల్లో శుక్రవారం ఓటరు జాబితాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోలు మాట్లాడుతూ అన్ని రాజకీయపార్టీల నాయకులు, ఓటర్లు ఓటరు జాబితాను పరిశీలించి తప్పు ఒప్పులు ఉంటే తెలియజేయాలన్నారు. ఈనెల 28న తుదిజాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు గౌరీశంకర్, సత్యనారాయణ, రాజేందర్, అంజద్‌పాషా, కార్యదర్శి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



బెజ్జూరులో ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న ఎంపీడీవో గౌరీశంకర్



చింతలమానేపల్లిలో ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న కార్యదర్శులు

21క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



పట్టుకున్న బియ్యంతో పోలీసు,విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

పెంచికలపేట, సెప్టెంబరు 13: మండలంలోని కొండపల్లి, ఆగర్‌గూడ గ్రామాల్లో రేషన్‌బియ్యం అక్రమరవాణా జరుగుతుందని అందిన సమాచారంమేరకు పోలీసులు, విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులుచేసి పికప్ వాహనంలో తరలిస్తున్న 21క్వింటాళ్ల బియ్యంను పట్టుకున్నట్లు ఎస్సై కొమురయ్య తెలిపారు. ఈమేరకు బియ్యంను స్వాధీనపర్చుకుని డ్రైవర్ మహేష్‌ను విచారించగా కాగజ్‌నగర్‌కు చెందిన సయ్యద్‌షహబాద్‌కు చెందిన వాహనమని, దీనిలో అమీర్, రాజేష్ బియ్యంను మహారాష్ట్రకు తరలిస్తున్నారని అన్నారు. అక్రమవ్యాపారానికి పవన్, అవేజ్‌ఖాన్ సహకరిస్తున్నారని విచారణలో తెలిసిందన్నారు. పట్టుబడిన బియ్యంను సివిల్‌సప్లయి గోదాంకు అప్పగించినట్లు తెలిపారు. దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ తహసీల్దార్ దినేష్‌రెడ్డి, సీఐ అనీల్ కుమార్, డీటీపోచయ్య, ఎస్సైకొమురయ్య, ఆర్ఐసురేష్‌తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 13: జిల్లాకేంద్రంలోని తెలంగాణ ఆదర్శపాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థ గుండేటి వర్షిత్ జాతీయస్థాయి ప్రేరణ ఉత్సవ్‌లో పాల్గొనగా శుక్రవారం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



వర్షిత్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

బోధన సిబ్బంది భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 13: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వవైద్యకళాశాలలో ఒప్పంద ప్రాతిపదికన బోధన సిబ్బందిపోస్టులను గౌరవ వేతనం పద్ధతిలో భర్తీ చేసేందుకు ఈనెల20న వాక్‌ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సి పాల్ ఒకప్రటనలో తెలిపారు. 6ప్రొఫెసర్లు, 20అసోసియేట్ ప్రొఫెసర్లు, 20అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 52సీనియర్ రెసిడెంట్ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. అర్హతగల వారు హాజరు కావాలని కోరారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 13: వివిధ రంగాల్లో అర్హులైన మైనార్టీలకు వృత్తిశిక్షణ ఇచ్చి ఉద్యోగ కల్పన కొరకు వృత్తి శిక్షణసంస్థల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని జిల్లామైనార్టీ సంక్షేమశాఖఅధికారి రమాదేవి తెలిపారు. ఐటీ, ఎడ్యూకేషన్, హెల్త్, అకౌంటింగ్, కన్‌స్ట్రక్షన్, వెటర్నరీ-డైరీ, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, హార్టికల్చర్, టూరిజం- హాస్పిటాలిటీ, డ్రైవింగ్, ఎలక్ట్రానిక్స్, సెల్‌పాయింట్ తదితర కోర్సుల్లో శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తిగల వారు అక్టోబరు 4లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

మాన్యువల్‌గా సరుకుల పంపిణీ చేయాలి

కెరమెరి, సెప్టెంబరు 13: రేషన్‌షాపుల్లో మాన్యువల్‌గా సరుకులు పంపిణీ చేయాలని అదనపు కలెక్టర్ వేణు అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని గోయగాం, ఝరి రేషన్‌షాపులు, ధనోర, కెరమెరి డీఆర్డీవోలలో జరుగుతున్న పంపిణీని పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేకపరిస్థితుల నేపథ్యంలో గ్రామాల్లో ఇంటర్నెట్ అందుబాటులో లేనందున మాన్యువల్‌గా పంపిణీ చేయాలని తెలిపారు. ఆయన వెంట డీసీఎస్‌వో వినోద్ ఉన్నారు.

వీధి కుక్కల సమస్యకు చెక్

- కాగజ్‌నగర్‌లో ఎనిమల్ బర్త్‌కంట్రోల్ సెంటర్
- కుక్కల నివారణకు శాశ్వతమార్గం
- రూ.25 లక్షలతో భవన నిర్మాణం ప్రారంభం

కాగజ్‌నగర్, సెప్టెంబరు 13: కాగజ్‌నగర్‌లో ఇక వీధి కుక్కల సమస్యకు చెక్ పడినట్లే. కరోనా సమయంలో వీధి కుక్కల సంతతి విపరీతంగా పెరిగింది. పట్టణంలో, గ్రామాల్లో ఎక్కడ చూసిన వీధి కుక్కల గుంపులే కనిపిస్తున్నాయి. గుంపులు సంచరిస్తున్న కుక్కల ఒంటరిగా వెళ్ల ప్రజలపై దాడి చేస్తున్నా యి. ఈ మధ్య కాలంలో కుక్కలతో ప్రజలు గాయపడిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ సందర్భంగా పట్టణంలో కుక్కల కుక్కల సంఖ్యను నియంత్రించేందుకు ప్రభుత్వం ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. రూ.25లక్షల వ్యయంతో పట్టణంలో భవనం నిర్మిస్తున్నారు. ఈ భవనంలో రెండు హాళ్ళ, ఆపరేషన్ థియేటర్, పశు వైద్యాధికారి గది ఏర్పాటు చేయనున్నారు. భవనాన్ని మున్సిపాల్టీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్నారు. ఆపై నిర్వహణ బాధ్యత పశు వైద్య శాఖకు అప్పగించనున్నారు. ఈ భవనాన్ని మరో రెండు నెలల్లో పూర్తి చేయనున్నారు.





ఎనిమిల్ బర్త కంట్రోల సెంటర్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు

నుంది. కుక్కలకు అవసరమయ్యే వసతులన్నీ కూడా పశువైద్యశాఖ చూసుకోనుంది. వార్డుల్లో వచ్చిన ఫిర్యాదుల మేరకు త్వరగా ఈ కేంద్రానికి కుక్కలను తరలించి ఆపరేషన్లు చేసి తిరిగి పంపిస్తారు. దీంతో ఇప్పుడున్న కుక్కలు మాత్రమే ఉంటాయి. భవిష్యత్తులో ఈ కుక్కలకు పిల్లలు పుట్టవు జీహెచ్ఎంసీలో ఈ ప్రయోగం విజయవంతం కావటంతో అన్ని మున్సిపాల్టీలో ఎనిమిల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇక భవిష్యతులో కుక్కల సంతతి క్రమేణా తగ్గిపోనుంది.

అందించే సేవలు..

పట్టణంలో కుక్కలను మున్సిపల్ వాహనాల్లో తీసుకొచ్చి వాటి పునరుత్పత్తి శస్త్ర చికిత్స ద్వారా తొలగిస్తారు. అనంతరం 24గంటల పాటు పరిశీలించిన తర్వాత వాటికి వ్యాక్సినేషన్‌తో పాటు ముద్ర వేస్తారు. అనంతరం తిరిగి వీధుల్లో వదిలేస్తారు. దీంతో వీటి సంఖ్య నియంత్రణలో ఉంటుంది. వీధి కుక్కలను నియంత్రించటం, జీవావరణ సమతుల్యను కాపాడేందుకు ఎంతగానో దోహదపడ

శాశ్వత దిశగా చర్యలు..: అంజయ్య, కమిషనర్, కాగజ్‌నగర్



కాగజ్‌నగర్‌లో ఎనిమిల్ బర్త్ కంట్రోల్ సెంటర్ కోసం రూ.25లక్షల నిధులు కేటాయించి పనులు ప్రారంభించాం. ఈ సెంటర్‌లో రెండు గదులు, ఒక ఆపరేషన్ థియేటర్ ఉంటుంది. రెండు వేర్వే రు బోనులను ఏర్పాట్లు చేస్తున్నాం. ఆపరేషన్ చేసిన కుక్కలకు 24గంటల పాటు పరిశీలన చేసేందుకు ఒక బోను ఉంటుంది. పశువైద్యశాఖ డాక్టర్ సంరక్షణలో ఆపరేషన్లు చేయబడుతాయి. అనంతరం వ్యాక్సినేషన్ కార్యక్రమం కాగానే తిరిగి వార్డుల్లో వదిలిపెడతాం. దీంతో ప్రజలకు కుక్కల నుంచి ఎలాంటి ముప్పు ఉండదు.

ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి: డీపీవో



ఎంపీడీవో కార్యాలయంలో ఓటరు జాబితాను ప్రదర్శిస్తున్న అధికారులు

ఆసిఫాబాద్ రూరల్, సెప్టెంబరు 13: భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం ముసాయిదా ఓటరు జాబితా గ్రామపంచాయతీల్లో వార్డుల వారీగా ప్రచురించామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తెలిజేయాలని డీపీవో భిక్షపతిగౌడ్ తెలిపారు. ముసాయిదా ఓటరుజాబితాపై ఈనెల14నుంచి21వరకు సంబంధిత కార్యదర్శులు, ఎంపీడీవోలకు తెలియజేయాలన్నారు. ఈనెల 26వరకు పరిశీలించి 28న తుది జాబితా ప్రచురిస్తామన్నారు. ఈమేరకుఆసిఫాబాద్ మండలాలనికి సంబంధించి గ్రామపంచాయతీల ఓటరు జాబితాను ఎంపీడీవో కార్యాలయంలో ప్రదర్శించారు.

న్యాస్‌లో కేజీబీవీలు ముందంజలో నిలవాలి

ఆసిఫాబాద్ రూరల్, సెప్టెంబరు 13: వచ్చేనవంబర్‌లో నిర్వహించే జాతీయ సాధనసర్వే(న్యాస్)లో అభ్యసన సామర్థ్యాల అంశంలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు ముందు వరుసలో నిలవాలని అందుకు ప్రత్యేకాధికారులు ప్రత్యేకచొరవ చూపాలని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్ర వెంకటేశం కోరారు. రాష్ట్రంలో 495కేజీబీవీల ప్రత్యేకాధికారు లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఇంటర్‌లో వందశాతం ఉత్తీర్ణతసాధించిన 20కేజీబీవీల ప్రత్యేకాధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రశంసాపత్రాలు అందుకున్న వారిలో జిల్లాకుచెందిన టి.నాగసుధ (సిర్పూర్-టి),పి.మీనా(కెరమెరి), పి.స్వప్న (సిర్పూర్-యు)లు ఉన్నారు. వీరిని డీఈవో అశోక్ అభినందించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి రాజు, ఎస్‌సీఈఆర్టీ రమేష్ పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న కెరమెరి ఎస్‌వో మీనా

మళ్లీ ముంచెత్తిన ప్రాణహిత

- నీట మునిగిన వందలాది ఎకరాల పత్తి

బెజ్జూరు, సెప్టెంబరు 13: మహారాష్ట్రలోని ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు అక్కడి ప్రాజెక్టుల గేట్లు ఎత్తడంతో ప్రాణహిత నదికి వరద పోటెత్తింది. దీంతో ప్రాణహిత తీరప్రాంతంలో రైతులు సాగు చేస్తున్న పత్తి వందలాది ఎకరాల్లో నీటమునిగింది. గత నెలలో కురిసిన భారీవర్షాలకు పంటలు నీటమునిగి నష్టపోగా మళ్లీప్రాణహిత వరదరూపంలో తీవ్రనష్టాన్ని మిగిల్చింది. మండలంలోని తలాయి, తిక్కపల్లి, నాగెపల్లి, పాతసోమిని, ఇప్పలగూడ, మొగవెల్లి తదితర గ్రామాల్లో పంటలు నీటమునిగాయి.



తలాయి వంతెనను అనుకుని ప్రవహిస్తున్న ప్రాణహిత బ్యాక్‌వాటర్



తలాయి- తిక్కెపల్లి రోడ్డుపై ప్రవహిస్తున్న బ్యాక్‌వాటర్



ప్రాణహిత నీటిలో మునిగిన పంటలు

కాంగ్రెస్ నాయకుల దాడి అమానుషం

కాగజ్‌నగర్, సెప్టెంబరు 13: బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయటం అమానుషమని సిర్పూరు నియోజకవర్గ ఇన్‌చార్జీ లెండుగురే శ్యాంరావు అన్నారు. శుక్రవారం స్థానికంగా ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై కాంగ్రెస్‌పార్టీ నాయకులు దాడిచేయగా, దాడిచేసిన వారిపై కేసులు నమోదు చేయాల్సింది పోయి దెబ్బలుతిన్న బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు కేసు నమోదుచేయటం దారుణమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల స్కీం పథకం పక్కదారి పట్టేందుకు ఇలాంటి చౌకబారు ఎత్తుగడలు చేస్తున్నట్టు తెలిపారు. అలాగే రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను హౌజ్ అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఓదెలు, నక్క మనోహర్, సలీం, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లెండుగురే శ్యాంరావు

పోషణమాసంను పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్



పోషణమాసం పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, సబ్‌కలెక్టర్

ఆసిఫాబాద్, సెప్టెంబరు 13: జిల్లామహిళా, శిశుసంక్షేమ శాఖఆధ్వర్యంలో పోషణమాసంను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపుకలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్‌కలెక్టర్ శ్రద్ధాశుక్లాతో కలిసి మహిళాశిశుసంక్షేమశాఖ, పంచాయతీరాజ్, వైద్యఆరోగ్యవిద్యగిరిజనసంక్షేమశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ సీడీపీవోలు, సూపర్‌వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల1నుంచి30వరకు జిల్లాలో చేపట్టిన పోషణమాసం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఇందులో భాగంగా పసిపిల్లలకు తల్లిపాల ప్రాముఖ్యత, మొదటి వెయ్యిరోజుల శిశుజీవన ప్రయాణం, అనుబంధ పోషకాహారం, పౌష్టికాహారం, న్యూట్రిగార్డెన్లు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టిసారించాలని తెలిపారు. మానసిక, శారీరక ఎదుగల తక్కువగా ఉన్న పిల్లలపై ప్రత్యేకశ్రద్ధ వహించి వారికి సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారంతో పాటు అవసరమైన మందులు అందించాలన్నారు. పరిశుభ్రత, అదనపు ఆహారం తినిపించడంపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. మెనూప్రకారం గర్భిణులు, బాలింతలు, కిశోరబాలికలు, పిల్లలకు ఆహారం అందించాలని, మెనూపట్టికను బోర్డుపై ప్రదర్శించాలని, మండల, జిల్లాఅధికారులు తరచుగా అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి మెనూప్రకారం ఆహారం అందించని కేంద్రాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శ్యామ్-మామ్ కార్యక్రమంలో ఆశా, ఆరోగ్యకార్యకర్తలు, అంగన్‌వాడీసిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని వారివివరాలను ఖచ్చితంగా నమోదుచేయాలని ఆదేశించారు. రక్తహీనతున్న బాలింతలు, గర్భిణుల సంక్షేమంపై ప్రత్యేకశ్రద్ధ వహించాలన్నారు. హిమోగ్లోబిన్ కనీసం 12గ్రాములకుపైగా ఉండేలా అవసరమైన మాత్రలు, పౌష్టికఆహారాన్ని అందించాలని తెలిపారు. కార్యక్ర మంలో జిల్లాసంక్షేమఅధికారి భాస్కర్, డీఎంహెచ్‌వో తుకారాంభట్, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, జడ్పీసీఈవో లక్ష్మీనారాయణ, తదిత రులు పాల్గొన్నారు.

తెలంగాణపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి..

జిల్లాలో ఈనెల17న నిర్వహించనున్న తెలంగాణపాలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపుకలెక్టర్ దీపక్ తివారి, సబ్‌కలెక్టర్ శ్రద్ధాశుక్లా, ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి అధికారులతో పాలనదినోత్సవ నిర్వహణపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్యక్రమ ఏర్పాట్లను అదనపు కలెక్టర్, మినిట్‌టుమినిట్, పతాకావిష్కరణ కార్యక్రమాలనిర్వహణ ఎస్పీ, ఆహ్వాన పత్రాల ముద్రణ పంపిణీ జిల్లారెవెన్యూ అధికారి, తహసీల్దార్, కలెక్టరేట్ పరిపాలన అధికారుల సమన్వయంతో నిర్వహించాలని తెలిపారు. ఏఎస్పీ ఆధ్వర్యంలో పతాకావిష్కరణ కార్యక్రమాలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రోడ్లు భవనాలశాఖ డిప్యూటీ ఈఈ ఆధ్వర్యంలో వేదిక టెంటు, కుర్చీలు, సౌండ్‌సిస్టం, మైక్‌ఏర్పాట్లు, ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో వేదిక, పోడియం అలంకరణ, జిల్లాపౌర సంబంధాలశాఖ ఆధ్వర్యంలో వీడియో, ఫొటోగ్రఫీ తదితర ఏర్పాటు సమకూర్చాలన్నారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి వేడుకను విజయవంతం చేయాలని తెలిపారు.



కలెక్టరేట్‌లో ఏర్పాట్లపై సమీక్షిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే


ఎన్‌సీబీసీ చైర్మన్‌ను కలిసిన ఎమ్మెల్యే హరీష్‌బాబు

కాగజ్‌నగర్, సెప్టెంబరు 13: జాతీయ వెనుకబడిన తరగతుల సంఘ చైర్మన్ హన్సరాజ్ గంగారాం అహిర్‌ను శుక్రవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబు కలిశారు. అనంతరం రాష్ట్రంలోని ఆరెకులస్థులను ఓబీసీ జాబితాలో చేర్చాలని వినతిపత్రం అందజేశారు.

నిమ్స్‌లో పూజలు: హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద ఎమ్మెల్యే హరీష్‌బాబు పూజలు నిర్వమించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.



వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే హరీష్ బాబు



పర్యావరణ పరిరక్షణకు ఎస్‌టీపీపీ యాజమాన్యం కట్టుబడి ఉంది

జైపూర్, సెప్టెంబరు 13: ఎస్‌టీపీపీ ప్రభావిత గ్రామాలలో పర్యావరణ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని ఎస్‌టీపీపీ జీఎం ఎన్‌వి రాజశేఖర్ రావు పేర్కొన్నారు. ప్రజల ఫిర్యాదు మేరకు శుక్రవారం ఎస్‌టీపీపీ ప్రభావిత గ్రామాల్లో థర్మల్ పవర్‌ప్లాంటు నుంచి వెలువడుతున్న కాలుష్య పరికరం ద్వారా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ, ఎస్‌టీపీపీ నుంచి వెలువడుతున్న దుమ్ము(నేషనల్ యాంబియంట్ ఎయిర్ క్వాలిటీ స్టాండర్డ్) ప్రకారం నియమనిబంధనలకు లోబడి ఉందని, ఎలాంటి హానికారకమైన వ్యర్థాలు వెలువడలేదని పేర్కొన్నారు. యూనిట్2 క్యాపిటల్ ఓవర్ హాలింగ్‌లో భాగంగా 84రోజుల మరమ్మతుల తర్వాత యూనిట్-2ను ఆయిల్‌తో లైటప్ చేయడం వల్ల చిమ్నీ నుంచి కొంత దుమ్ము రెండు నుంచి మూడు గంటలు మాత్రమే వచ్చిందని, ఆ తరువాత దుమ్ము వెలువడడం ఆగిపోయిందన్నారు. ప్రభావిత గ్రామాల ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఎప్పటికప్పుడు పర్యావరణం కలుషితం కాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

సీఎంపీఎఫ్‌లో తేడాల సవరింపునకు అంగీకారం

శ్రీరాంపూర్, సెప్టెంబరు 13: సింగరేణి కార్మికుల కోసం విడుదలైన సీఎంపీఎఫ్ చిట్టీలలో 2022 ముగింపునిల్వ, 2023ప్రారంభ నిల్వలో తేడారావడంతో అధికారుల దృష్టికి తీసుకుపోయినట్లు డీజీఎం (పర్సనల్) పి అరవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంపై సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ హరి పచౌరి స్పందిస్తూ బోర్డు నిర్ణయం ప్రకారం 2021-22ఆర్థిక సంవత్సరానికి వడ్డీ 8శాతం నుంచి 7.8 శాతానికి తగ్గడం వల్ల తేడా వచ్చిందన్నారు. అలాగే 2022-23ఆర్థిక సంవత్సరానికి 7.6వడ్డీ ప్రకారం లెక్కిస్తామని తెలిపారు. సింగరేణి ఉద్యోగులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

ఎస్‌ఆర్పీ ఓసీపీపై యాగం.. మహాఅన్నదానం



యాగం నిర్వహిస్తున్న జీఎం సంజీవరెడ్డి, తదితరులు

శ్రీరాంపూర్, సెప్టెంబరు 13: శ్రీరాంపూర్‌లోని ఉపరితలగనిపై శుక్రవారం యాగం నిర్వహించారు. గణేష్‌నవరాత్రుల సందర్భంగా పలుకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం యాగం నిర్వహించారు. యాగంలో ముఖ్యఅతిథిగా బి సంజీవరెడ్డి, ఓసీపీ పీవో టి శ్రీనివాస్ దంపతులు, ఓవర్‌మెన్ పడాలనరేష్ దంపతులు పాల్గొన్నారు. అనంతరం మహాఅన్నదానం జరిగింది. కార్యక్రమంలో ఎస్‌టీపీపీ జీఎం(ఈడీ) రాజశేఖర్‌రావు, ఏఐటీయూసీ రాష్ట్రఅధ్యక్షుడు వి సీతారామయ్య, బ్రాంచ్‌కార్యదర్శి బాజీసైదా, బెల్లంపల్లి రీజియన్ రక్షణాధికారి రఘుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

గణనాథునికి కార్మికుల పూజలు..

మందమర్రి టౌన్: ఏరియాలోని కేకే5 గనిపై ప్రతిష్ఠించిన వినాయక విగ్రహానికి గనికార్మికులు శుక్రవారం పెద్దఎత్తున పూజలు నిర్వహించారు. గనిమేనేజర్ ప్రవీణ్, రక్షణాధికారి రమేష్, జశ్వంత్‌పూజలు నిర్వహించారు. గనిలో ప్రమాదాలు జరగకూడదని వేడుకున్నట్లు అధికారులు తెలిపారు. మొదటిషిఫ్టులో కార్మికులు దర్శించుకున్నారు. ప్రధానకార్యాలయ సిబ్బంది కార్మికులందరికీ సొంతడబ్బులతో స్వీట్లు అందజేశారు. కార్యాలయసిబ్బంది సూపరింటెండెంట్ బుచ్చయ్య, గొట్టె రాజశేఖర్, పిట్‌కార్యదర్శి గాండ్లసంపత్, పూదరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

'సింగరేణి పరిరక్షణకు పాటుపడాలి'

శ్రీరాంపూర్, సెప్టెంబరు 13: సింగరేణి పరిరక్షణకు పాటుపడాలని సీపీఐ (ఎం) మండలకార్యదర్శి మిడివెల్లి రాజ్‌కుమార్ కోరారు. సింగరేణిలో నూతన బొగ్గుబ్లాకుల సాధనకు శుక్రవారం సంతకాలసేకరణ చేపట్టారు. కేంద్ర ప్రభుత్వవిధానాలతో సింగరేణికి బొగ్గుబ్లాకులు లభించక మూతపడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. సింగరేణి పరిరక్షణకు తమపార్టీ ఆధ్వర్యంలో జూలై 29నుంచి ఆగస్టు 5వరకు పరిరక్షణ యాత్ర చేపట్టినట్లు తెలిపారు. తమపార్టీఆధ్వర్యంలో 2024సెప్టెంబర్‌లో సింగరేణిపరిరక్షణకు వివిధ రూపాల్లో సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నామని, సంతకాల సేకరణ చేపట్టామని వివరించారు. ఆయాకార్యక్రమాలను ప్రజలువిజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దమ్మల రాములు, గంగాధర్‌చారి, పేరాల రాములుపాల్గొన్నారు.

సింగరేణి రక్షణకు సీపీఎం కరపత్రాల విడుదల

నస్పూర్, సెప్టెంబరు 13: సింగరేణి పరిరక్షణ బొగ్గుబ్లాకుల సాధనకు సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం సంతకాల సేకరణ, కరపత్రాలను నాయకులు సీసీసీ టౌన్‌షిప్‌లో విడుదల చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మిడివెల్లి రాజ్‌కుమార్, నాయకులు దమ్మాల రాములు, పాయిరాల రాములు గంగాధర చారి తదితరులు పాల్గొన్నారు.

'మ్యాన్‌రైడింగ్ చైర్లు ఏర్పాటు చేయాలి'

శ్రీరాంపూర్, సెప్టెంబరు 13: మ్యాన్‌రైడింగ్ చైర్లు సరిపడా లేకపోవడంతో కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా ఆరోపించారు. ఎస్ఆర్పీ3 గనిలో శుక్రవారం వారు గని కార్మికులను కలిసివారి సమస్యలు తెలుసుకున్నారు. రోప్ పాతది కావడంతో మ్యాన్ రైడింగ్ ప్రమాదకరంగా మారిందని, ఈ విషయం గురించి గనిమేనేజర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ప్యూరిఫైడ్ వాటర్‌ఫిల్టర్ సక్రమంగా పనిచేయకపోవడం వల్ల కలుషితనీరు సరఫరా అవుతోందని తెలిపారు. అనంతరం ఇతర సమస్యలు తెలుసుకొని గనిమేనేజర్ వెంకట్‌రావు దృష్టికితీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, పిట్‌కార్యదర్శి మురళీచౌదరి, అంబాల రవి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రోమాజీ, కాజీపేట విక్కీ, ఆడెపు సురేష్, ప్రనీల్, సారయ్య, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణులను రక్షంచడం అందరి బాధ్యత



అటవీ అధికారులకు కుందేళ్లు అందజేస్తున్న బాపు

బెజ్జూరు, సెప్టెంబరు 13: వన్యప్రాణులను రక్షించడం అందరి బాధ్యత అని బెజ్జూరు డిప్యూటీ రేంజ్ అధికారి శ్రావణ్ కుమార్ అన్నారు. శుక్రవారం బెజ్జూరు రేంజ్ పరిధిలోని ఇందుర్‌గాం బీట్‌లో సెండె బాపు తన వ్యవవసాయ చేనులో పనులు చేస్తుండగా రెండు కుందేళ్లు రావడంతో వాటిని పట్టుకుని అటవీ శాఖాధికారులకు అందించారు. వారు దానిని ఇందుర్‌గాం అటవీప్రాంతంలో సురక్షితంగా వదిలిపెట్టారు. వన్యప్రాణికి హానికలిగించకుండా అటవీఅధికారులకు అప్పగించిన బాపును ప్రశంసించారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి శ్రావణ్‌కుమార్, బీట్ ఆఫీసర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఈడీ కళాశాల ఎదుట నిరసన

ఆసిఫాబాద్, సెప్టెంబరు13: ఆసిఫాబాద్ పట్టణంలోని డాక్టర్‌రాజేంద్ర ప్రసాద్ బీఈడీకళాశాల యజమాన్యం వైఖరిని నిరసిస్తూ కళాశాల ఎదుట డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసనచేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2021-23విద్యాసంవత్సరంలో శిక్షణపూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వకుండా వేదిస్తున్నారని ఆరోపించారు. వెంటనే విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయాసంఘాల నాయకులు దినకర్, కార్తీక్, ప్రణయ్, టీకానంద్, సతీష్‌శ్రీకాంత్, భారతి, అక్షయ, విద్యార్థులు పాల్గొన్నారు.



కళాశాల ఎదుట బైఠాయించిన విద్యార్థి సంఘాల నాయకులు